# పిసినారి!?

-సాయిచంద్ర

"ఏవండీ!" పిలిచింది ప్రశాంతి.

"ఏమిటి?" అడిగాడు శ్రీరాం. సాయంత్రం ఆరు గంటలకు ఫ్రెష్‌గా ముఖం కడుక్కొని పడకకుర్చీలో కూర్చొని డెయిలీ చదువుతున్నాడు. ఉదయం పేపరు వచ్చినపుడు అతనికి తీరిక కుదరదు. దాంతో సాయంత్రంపూటే పేపర్ చదవడం అలవాటు చేసుకున్నాడు.

"మీ చెల్లెలు వచ్చిందికదా? రేపు వెళ్ళిపోతుందట. దానికేమన్నా బట్టలు పెడదాం ఏమంటారు!" అంది వాకిలి గడపమీద కూర్చుంటూ.

"ఇప్పుడా...? బట్టలు పెడితే ఎంతవుతుందనుకున్నావ్! రెండొందలు పైచిలుకే కావాలి"

"ఆడబిడ్డకదండీ. రాక రాకవచ్చింది ఏదో మనకు తగ్గదాంటిలో...." ఏదో చెప్పబోయింది.

"ఇదిగో చూడు ప్రశాంతి! మనకు తగ్గట్టు నయితే ఓ రవికగుడ్డే పెట్టు సరిపోతుంది" అన్నాడు ఆమె మాటలకు అడ్డుకుంటూ

"అదేంటండీ! మరీచోద్యం. ఓ వందలో చీరయినా తేండి."

"అసలే నెలాఖరు రోజులు నన్ను విసిగించక" అంటూ పేపర్‌లో దూరాడు.

ప్రశాంతికి చిరుకోపం వచ్చింది.

పక్కింటి వెంకటేశ్వరరావు చూడండి. భార్య అడిగిందాన్ని నసేమిరా కాదనడు! మొన్నటికిమొన్న ఆయన పెద్దచెల్లెలువస్తే చిన్నాళం పట్టుచీర తీసిచ్చాడు. చిన్నచెల్లెలువస్తే ఆమెకూ, పిల్లలకూ కలిపి వెయ్యిరూపాయలలో బట్టలు తీసిచ్చాడు. అమ్మాయికి పిల్లలు కూడా లేరుకదా? ఒక్కత్తెకూ చీరన్నా పెట్టకుండా మరీ ఏబెట్టుగా రవికగుడ్డ ఎలా పెట్టమంటారు! అంది చిర్రుబుర్రులాడుతూ

"అదిగో అదేవద్దన్నాను. ఆ వెంకటేశ్వరరావుతో పోటిపెడతావే. ఆయనకు రెవెన్యూ డిపార్టమెంట్‌లో ఉద్యోగం. మరినేను బ్రతకలేని బడిపంతుల్ని. ఎద్దునూ, దున్నపోతనూ ఒకే గాటకి కడితేఎలా!" అన్నాడు విసుగ్గా.

"ఇదంతా ఎందుకు మీరు తెస్తారా లేదా" అంది.

నా వల్లకాదే అన్నాను. ప్రశాంతి

విసురుగా లోపలికి వెళ్ళింది, వాళ్ళ అమ్మ గారు పెట్టిన ఉంగరాన్ని తీసికొచ్చి శ్రీరాం చేతులలో పెట్టి

"మీ దగ్గరలేకుంటే ఈ ఉంగరాన్ని కుదవపెట్టయినా కొనుక్కోరండి" అంది

శ్రీరాం కేమీ పాలు పోలేదు. ఇనుము నయినా కాల్చి మనిష్టమొచ్చిన షేపుకు మార్చుకోవచ్చేమో కాని ప్రశాంతి మటుకు పట్టుపడితే మాత్రం ఇకనసేమిరా మారదను కుంటూ

ఏదో సర్దుతాలే. ఇది లోపల్ల పెట్టు. అంటూ ఉంగరాన్ని ఆమె చేతికిచ్చేసి విసుగ్గా పేపర్ పడేసి. పడక కుర్చీ వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాడు. కాసేపయిన తరువాత ప్రశాంతి కాఫీ కలుపుకొచ్చి యిచ్చింది.

చెల్లెలికి బట్టలు తీసుకు రావడానికి బయటకు వెళుతు మొన్ననీకు తెచ్చిన మాత్రలు పైత్యం చేశాయని తిప్పిరాశాడు డాక్టర్. అవియ్యి షాపుకో ఇచ్చి కొత్తగా రాసికొని తీసికొస్తా అన్నాడు. ప్రశాంతి తెచ్చియిచ్చింది. తీసుకుని బయటపడ్డాడు శ్రీరాం

శ్రీరాం ప్రశాంతిలకు పెళ్ళయి ఆరేళ్ళయింది. భార్యను అప్యాయంగానే చూసుకుంటాడు. కానికొస్త డబ్బు దగ్గర గట్టి మనిషి భార్యకు పట్టుచీర అడిగితే ఒక కాటన్ చీరతో సరి పెట్టుకునేవాడు. ప్రశాంతి ఏమన్నా అంటె దానికి మావా వంగా మనం కట్టలేసుకునేది శరీరాన్ని కప్పుకునేదానికేగా అలాంటిదానికి ఖరీదయిన చీరలు వేసుకున్నంత మాత్రాన జరిగే దేమిటి అనేవాడు. ఇంటి ఖర్చు కరెంటు ఖర్చు దాదాపు అదుపులో వుంచుకునే వాడు ఇలంతా ప్రశాంతికి చిరాకుగా వుంటుంది. అతను ఇంటిగురించి గొణిగినపుడల్లా పక్కింటి వెంకటేశ్వరరావు ఇంటిలోనయితే ప్రతిరోజూ ఓపండగ లాగడుస్తుంది. సాయంత్రానికి వాళ్ళింటిలో పుష్టివ్వాళ్ళకు మృష్టాన్న భోజనాలు దక్కుతుంటాయి. రెండు చేతులా సంపాదించే వెంకటేశ్వరరావు నాలుగు చేతులా అంటే భార్య భర్తలిద్దరూ కలిపి డబ్బును మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చు పెడుతుంటారు.

వారికాపురాన్ని చూసి ప్రశాంతికి అసూయ కాదు, కానీ ఎందుకో మనసులో వెలితి. తన సంసారంలో కూడా ఎందుకలా జరగటంలేదు. అనేబాధ. ఆదే ఆమెను మనశ్శాంతి లేకుండా చేస్తుంది తనూ ఖరీదుగా గడపాలని ప్రతి స్త్రీ కోరుకోవటం సహజమే. శ్రీరాంకొచ్చే బొటాబొటి సంపాదనలో అంత ఖర్చు చేయటం తమవలనకాని పని. అందుకే అప్పుడప్పుడూ భర్త మీద మండిపడుతుంది. నక్షత్రకుని వంశాంకురంలా ఆమె ప్రవర్తించినపుడు శ్రీరామే ఒక అడుగు తగ్గేవాడు. అతనికి భార్య మనసులో పిసినారిగా ముద్రపడకూడదనే ఆలోచన ఉంటుంది.

పండుగ సెలవులకని ఇంటికివచ్చిన శ్రీరాం చెల్లెలంటే ప్రశాంతికెంతో అభిమానం. అదీగాక ఆమె ఎప్పుడూ ఎక్కడికిరాదు. రాకరాక వచ్చిన ఆడపడుచుకు

అమృతం కానుక ఇవ్వకపోతే మరీ మొఖంమొత్తి తినట్టుంటుందని ఆమెభావన అందుకే పోరుపెట్టి భర్తచేత చీర, రవిక తెప్పించింది మరుసటిరోజే శ్రీరాం చెల్లెలు ప్రయాణమయ్యింది. ఆమెకు పసుపుకుంకాలతో కొత్తగుడ్డలు పెట్టి రైల్వేస్టేషన్ వరకూ సాగనంపారు.

కొన్నిరోజులు గడిచాయి.

"ఏమండీ! వెంకటేశ్వరరావు భార్య భారతీచైన్ చేయించుకుంది" అంది ప్రశాంతి.

"అదిఇప్పుడు ఫేషన్ కాదని మొన్న టికిమొన్న కరిగించి నాంతాడు, మరో చైన్ చేయించుకున్నావు కదా?"

"అబ్బా అదిప్పుడు మళ్ళీ ఫ్యాషన్ వచ్చింది"

"అంటే మళ్ళీ నాంతాడు చైన్ కరిగించి భారతీచైన్ చేయించాలా? ఎంతవు తుందనుకున్నావ్? అ!! అన్నాడు కోపం.

ముగాఛీ! నేనెప్పుడేమడిగినా ఎడ్డెమంటె తెడ్డెమంటావు." విసుక్కుంది ప్రశాంతి బుంగమూతిపెట్టి మంచం మీద బోర్లా పడుకుంది. భార్య అలిగితే ఇక మళ్ళీ మామూలు స్థితికి తీసుకురావడం కష్టమని ఏదోవిధంగా ఆమెను మూడ్ లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తాడు శ్రీరాం. మళ్ళీ ఆమె మొదటికి రాకుండా సాయంత్రం ఏదో సినిమాకెళ్ళడం అనవాయితీ.

"ఇదిగో ప్రశాంతీ! మీఅమ్మా నాన్న చిన్నప్పుడు ముద్దుగా పెంచారని నాకుతెలుసు. పరిస్థితుల కనుగుణంగా నడుచుకోవాలి. మనం ఈ సంఘంలో ఏ తాహతులో ఉన్నామో తెలుసా? అసలుమధ్యతరగతి మానవుడంటే త్రిశంకుస్వర్గంలో వేలాడేవాడు. ఇటుస్వర్గానికి, అటు నరకానికి మధ్యలో ఊగిసలాడే సగటు మనిషి" అన్నాడు.

"అయితే ఏమంటారు?"

"మనమిప్పుడు స్వర్గానికి నరకానికి మధ్యవేలాడుతున్నా మంటాను. నరకం వయిపుకు చూడకుండా స్వర్గానికి నిచ్చెనలు వేయమంటాను" అన్నాడు ఆమె పక్కనకూర్చుని వీపుమీద చూపుడు వేలుతో రాస్తూ.

"అంటే భారతి చెయిను అడగడం నరకమా? అంది లేచికూర్చుంటూ.

"కాదు ఉన్నదాంతో సంతృప్తి పడక పోవడం. అందుకోలేని దానికోసంఅనవసరంగా పాకులాడ్డం. అది సరేగాని ఈ రోజు మా స్కూలులో ఏమయిందో తెలుసా?" మాటమార్చబోయాడు.

"మీరు నామూడ్ మార్చడానికిప్రయత్నించకండి. మీరిందాకిచ్చిన లెక్చర్ లోనే నాకర్థమయింది, నేనుతొందరగా వంట చేస్తాను, సినిమాకెళదాం. ఒకే — !అంది చిన్నగా నవ్వుతూ. ఆమె భారతిచెయిను ప్రస్తావననుండి మారినందుకు సుతారంగా ఆమెనుదుటిపై ముద్దుపెట్టుకున్నాడు. అతడిని విడిపించుకుని వంటగదివయిపు పరుగుతీసింది ప్రశాంతి.

సాయంత్రం సినిమాకు బయలుదేరారు. సిటీ బస్సెక్కి సినిమాహాలు చేరుకునే సరికి చాలా టయిం పట్టింది.

వెంకటేశ్వరరావు అతని భార్య కూడా అదే సినిమా కొచ్చారు. వారు వచ్చింది. వచ్చింది సిటీబస్సులో కాదు, సొంత స్కూటర్లో బాల్కనీ టిక్కెట్టు తీసుకుని బయట నిలబడి వున్నారు.

"ఏంటడీ శ్రీరాం గారు సినిమా కొచ్చారా? అడిగారు వెంకటేశ్వరరావు

"అవునండి

"బాల్కనీ టికెట్లు ఖాళీగానే ఉన్నాయి. తీసుకోండి అన్నాడు

"అవ్వెందుకు లేండి ఫస్టుక్లాస్‌కు వెళతాం ఎక్కడినుంచి చూసినా అదే సినిమా కదా చూసేది. అన్నాడు శ్రీరాం

వెంకటేస్వరరావు ఏమి మాట్లాడలేదు శ్రీరాం వెళ్ళి ఫస్టుక్లాసు టిక్కెట్టు కొన్నాడు

శ్రీరాంగారూ మా అబ్బాయి లెఖ్ఖల్లో చాలా పూరండి వాడికి ట్యూషన్ చెప్తారా అడిగారు వెంకటేశ్వరరావు

ట్యూషన్ చెప్పటం నాకలవాటులేదు లేండి. అన్నారు శ్రీరాం

మీకు ట్యూషన్ ఫీజు చెల్లిస్తాను లెండోయ్ అన్నాడు వెకిలిగా నవ్వుయు

అతను అన్నదాంట్లో డబ్బులివ్వనే మోననుకున్నావా మహాపిసినారీ! అన్నట్టు గోచరించింది. శ్రీరాంకు అయినా ముఖాన నవ్వుపులుముకుని ముభావంగా పక్కకుతిప్పుకున్నాడు అదంతా చూస్తున్న ప్రశాంతికి తలతీసేసినట్టున్నా భర్త పద్దతీ అంతేలేఅన్నట్టు సర్దుకుపోయింది

కొన్ని రోజులు గడిచాయి.

ఏమండీ వెంకటేశ్వరరావు గారు.

**మన తెలుగువాడే!**

జాతీయ స్థాయిలో అనేక అవార్డు చిత్రాలకు దర్శకత్వం వహించిన పద్మశ్రీ శ్యాంబెనెగల్ తెలుగువాడే. తెలంగాణా ప్రాంతానికి చెందిన ఈయన పూర్తిపేరు బెనెగళ్ళ శ్యాంసుందర్. ఈయన తెలుగులో "అనుగ్రహం" సినిమాకు కూడా దర్శకత్వం వహించారు.

లేరూ?.... అది చిలకలు చుట్టిన తమలపాకులు భర్తకు అందిస్తూ

లేకేం ఉన్నారుగా అన్నాడు శ్రీ రాం

ఆయనకు అన్నవాహికలో కాన్సరట

అఁ? నిజంగానా! ఆశ్చర్యంగా అడిగాడు.

అవునండి మద్రాసుకు తీసుకువెళితే పాతికవేలవుతుందని చెప్పారుట కానీ అంత డబ్బు వాళ్ళదగ్గర లేక ఏంచెయ్యాలో నని సతమతమవుతున్నారు. సొంత యిళ్ళుకూడాలేకపోయే అదిబాధగా అందుకే ముందునుంచి చెవుయునే వుంటాను పొదుపు జీవితంలో ఎంతో ముఖ్యమని అది ఎదుటి వాళ్ళకు పిసినారితనం దా కనబడుతుంది.

ఎందుకైనా మంచిదని బ్యాంక్‌లో మనీ వేసి ఉంచా యిప్పుడెంత వుందో తెలుసా! భార్య చెవిలో చెప్పాడు.

అమ్మో అతుందా? అందిఆశ్చర్యంగా

వూఁ మనపరిస్థితి బాగాలేనపుడు మనకుపయోగపడు తుంది.గా అంటూ భార్యను దగ్గరకు లాక్కున్నాడు. అతని ఒడిలో ఆమె గువ్వలా ఒరిగి పోయింది

★